## బీఎఫ్ఎస్ఐపై ఓరియంటేషన్

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 8: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు గానూ టాటా కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ట్రస్ట్ వారి టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా బీఎఫ్ఎస్ఐపై ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. డిగ్రీ అర్హతతో బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ కోర్సులో ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు. టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా ఉచిత వసతి సౌకర్యం కల్పిస్తూ ఉచిత శిక్షణ కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్‌లు, కేరీర్ ప్లేస్‌మెంట్‌కు అవసరమైన సూచనలతో సరైన మార్గదర్శకత్వం అందించనున్నట్లు టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రతినిధి రాజశేఖర్ తెలిపారు. ఇక్కడ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్, కేరీర్ గైడెన్స్, ప్లేస్‌మెంట్ అధికారి జీ నీరజ ఉన్నారు.

# కొడిమ్యాలను మరింత అభివృద్ధి చేస్తాం

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్
- ₹3.47 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం
- హాజరైన ఎమ్మెల్యే సత్యం



మండల కేంద్రంలో సీసీ రోడ్డు ద్వారాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, ఏప్రిల్ 8: కొడిమ్యాల మండలాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి మంగళవారం మండల కేంద్రంలో ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీ నిధులు ₹3.47 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, కిచెన్‌షెడ్లకు సంబంధించిన పనులు ప్రారంభించి, శిలాఫలకం ఆవిష్కరించారు. మండల కేంద్రంలో శివాజీ విగ్రహం నుంచి అంగడి బజార్ వరకు ₹65లక్షలతో వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. రాజకీయాలకు అతీతంగా ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఎస్పీ రఘుచందర్, పంచాయితీరాజ్ ఈఈ లక్ష్మణ్‌రావు, మాజీ ఎమ్మెల్యే బోడిగ శోభ, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో స్వరూప, ఏఈ చంద్రశేఖర్, సింగిల్‌విండో చైర్మన్ మేన్నేని రాజ నర్సింగరావు, ఏఎంసీ చైర్మన్ కొత్తూరి మహేశ్, వైస్ చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి, బీజేపీ, కాంగ్రెస్ మండలాధ్యక్షులు బండ నర్సింహారెడ్డి, చిలువేరి నారాయణగౌడ్, బండ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఏలేటి మమత–నర్సింహారెడ్డి, తదితరులు ఉన్నారు.

## సబ్ హెల్త్‌సెంటర్ పరిశీలన

రాయికల్, ఏప్రిల్ 8: అయోధ్య గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సబ్ హెల్త్‌సెంటర్ భవన నిర్మాణాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రమోద్‌కుమార్ మంగళవారం పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా ఇమ్యూనైజేషన్ ప్రోగ్రాం అధికారి ఆకుల శ్రీనివాస్, వైద్యాధికారి సతీశ్‌కుమార్, ఎన్‌హెచ్‌ఎం జిల్లా ప్రోగ్రాం అధికారి రవీందర్, తదితరులు ఉన్నారు.

## ఇబ్బందులు రానివ్వద్దు

సారంగాపూర్, ఏప్రిల్ 8: గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు రానివ్వద్దని ఎంపీడీవో గంగాధర్ సూచించారు. మంగళవారం మండలపరిషత్‌లో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఉపాధిహామీ పనులు, నర్సరీల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, పరిసరాల శుభ్రత, తాగునీటి సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. అలాగే పెంబట్లలో ఇందిరమ్మ ఇండ్ల జాబితాను పరిశీలించారు. ఇక్కడ ఏపీవో శ్రీలత, జీపీ కార్యదర్శులు, టీఏలు ఉన్నారు.

# మంచినీటి ఎద్దడి రానివ్వద్దు



సమావేశంలో మాట్లాడుతున్న కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం

కోరుట్ల, ఏప్రిల్ 8: వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అధికారులను ఆదేశించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మిషన్ భగీరథ, మున్సిపల్ అధికారులతో మంచినీటి సమస్య నివారణకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పట్టణంలోని 33వార్డుల్లో వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికతో అధికారులు ముందుకెళ్లాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా ఇంటింటికీ తాగునీరు అందించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. మిషన్ భగీరథ పైప్‌లైన్‌లో ఇబ్బందులుంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ఇంటింటికీ సక్రమంగా నీరందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న వార్డుల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్, మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ డీఈఈ, ఏఈలు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

### కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల మంగళవారం కలెక్టర్ సత్యప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కోరుట్ల పట్టణ శివారు కోనరావుపేట రోడ్డులో జర్నలిస్టుల కోసం రెండు పడకల ఇండ్ల అలాట్‌మెంట్ విషయాన్ని కలెక్టర్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులు పూర్తి చేసేలా చొరవ చూపాలని కోరారు.

# ఆదర్శంగా అంతర్గాం గ్రామం



లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్

- యాసంగిలో పెద్దఎత్తున ధాన్యం దిగుబడి రానుంది
- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 8: అంతర్గాం ఆదర్శ గ్రామంగా నిలుస్తుందని.. యాసంగిలో పెద్దఎత్తున వరి ధాన్యం దిగిబడి రానున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర సంజయ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామంలో మంజునాథ మహిళ సమాఖ్య సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా కోల సంజీవ్ లబ్ధిదారుడి గృహంలో వారి కుటుంబసభ్యులతో కలిసి ఎమ్మెల్యేతోపాటు కలెక్టర్ సత్యప్రసాద్ భోజనం చేశారు. కార్యక్రమంలో డీఎస్‌వో జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రమాదేవి, ఏడీఏ తిరుపతినాయక్, ఏపీఎం గంగాధర్, నాయకులు నక్కల రవీందర్‌రెడ్డి, బోనగిరి నారాయణ, కొట్టాల మల్లారెడ్డి, నోముల శేఖర్‌రెడ్డి, బాలు, స్వామిరెడ్డి, శ్రీనివాస్, మల్లారెడ్డి, చెరుకు జాన్, బాలముకుందం, నారాయణరెడ్డి, రాజేశ్వర్, అంజన్న, సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేను కలిసిన బార్ కౌన్సిల్, బులియన్ సభ్యులు**

జగిత్యాల, ఏప్రిల్ 8: జగిత్యాల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌ను మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్ రావు, అధ్యక్షుడు రాచకొండ శ్రీరాములు, ఉపాధ్యక్షుడు సిరిపురం మహేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి అందె మారుతి, జాయింట్ సెక్రటరీ నర్సయ్య, కోశాధికారి ప్రదీప్‌కుమార్, లైబ్రరీ సెక్రటరీ మానాల వెంకటరమణ, మహిళా రిప్రజెంటేటివ్ పడాల రాధ, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ సురేశ్, మాజీ కౌన్సిలర్ కూసరి అనిల్, ఎర్ర నర్సయ్య, అలాగే ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో జగిత్యాల బులియన్ మార్కెట్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇక్కడ అధ్యక్షుడు వంగల మురళి, కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి ఇల్లెందుల రవి, సంఘం నాయకులు తుమ్మనపల్లి ప్రకాశ్, ప్రసాద్, గంగాధర్, గట్టు వామన్, మోత్కూరు గంగాధర్, తదితరులు ఉన్నారు.

### వివాహిత ఆత్మహత్య

కోరుట్ల, ఏప్రిల్ 8: పట్టణంలోని అయ్యప్పగుట్ట కాలనీకి చెందిన పవన్‌ను ఏస్కొనిగుట్ట కాలనీకి చెందిన రజిత (20) ప్రేమించి ఎనిమిది నెలల క్రితం కులాంతర వివాహం చేసుకున్నది. మంగళవారం అద్దె ఇంటిలో ఎవరూ లేని సమయంలో రజిత ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రజిత ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

### పసుపు ధర @ ₹14,405

మెట్‌పల్లి, ఏప్రిల్ 8: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం పసుపు ఉత్పత్తులకు పలికిన ధరలు ఇలా ఉన్నాయి. పసుపు కొమ్ము (కాడి) రకానికి క్వింటాల్‌కు గరిష్టంగా ₹14,405, కనిష్టంగా ₹9,111, పసుపు మండ (గోళ) రకానికి గరిష్టంగా ₹13,228, కనిష్టంగా ₹9,019, పసుపు చూర రకానికి గరిష్టంగా₹12,411, కనిష్టంగా ₹8,888 చొప్పున ధర పలికింది. మంగళవారం ఒక్క రోజే 1,150 క్వింటాళ్ల పసుపు కొనుగోలు జరిగిందని, ఇప్పటి వరకు మార్కెట్‌లో 42,519 క్వింటాళ్ల పసుపు కొనుగోలు చేశామని మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తెలిపారు.

## నేడు సన్నాహక సమావేశం

గంగాధర, ఏప్రిల్ 8: ఎల్కతుర్తిలో ఈ నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ సభను పురస్కరించుకుని బుధవారం చొప్పదండి నియోజకవర్గస్థాయి సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని కురిక్యాల వద్ద గల శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే సమావేశానికి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ



కొడిమ్యాల: బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కొడిమ్యాల, ఏప్రిల్ 8: మండల కేంద్రానికి చెందిన రాచర్ల రాకేశ్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మంగళవారం పరామర్శించారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశం,అంకం రాజేశం, కొత్తూరి స్వామి, మొగిలిపాలెం రమేశ్, కాయిత రాజు, బైరి వెంకటి, మొగిలి రాకేశ్, రామంచ లక్ష్మణ్, బుర్ర సంతోష్ ఉన్నారు.

## వీరహనుమాన్ విజయయాత్ర



కోరుట్ల: విజయయాత్రలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, స్వాములు

కోరుట్ల, ఏప్రిల్ 8: పట్టణంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వీర హనుమాన్ విజయయాత్రను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల జెండా ఊపి ప్రారంభించారు. పట్టణ పురవీధుల్లో ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శ్రీరాముడు, హనుమాన్ భారీ విగ్రహంతో అట్టహాసంగా సాగిన యాత్రలో హిందూ అభిమానులు, హనుమాన్ దీక్ష స్వాములు పెద్దఎత్తున పాల్గొని జై శ్రీరాం నినాదాలతో హోరెత్తించారు. ఇక్కడ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, బీజేపీ రాష్ట్ర నాయకుడు సురభి నవీన్‌కుమార్, విశ్వహింద్ పరిషత్ నాయకులు, హిందూసంఘాల ప్రతినిదులు ఉన్నారు.

## విప్‌ను కలిసిన ఏఎంసీ పాలకవర్గ సభ్యులు

పెగడపల్లి/వెల్గటూర్, ఏప్రిల్ 8: పెగడపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు మంగళవారం ధర్మపురి క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కలిశారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములుగౌడ్, వైస్ చైర్మన్ సురకంటి సతీశ్‌రెడ్డి, డైరెక్టర్లు, తదితరులు ఉన్నారు. అలాగే వెల్గటూర్ మండల కేంద్రంలో రేషన్‌షాపులో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. ఇక్కడ ఏఎంసీ చైర్మన్ గుండేటి గోపిక జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ ఆర్ శేఖర్ ఉన్నారు.

## పశువులకు మెరుగైన వైద్య సేవలందించాలి

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8: పశువులకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా వైద్యధికారి వేణుగోపాల్‌రావు సూచించారు. మంగళవారం ఆయన మండల కేంద్రంతో పాటు, గోదూర్‌లోని పశు వైద్య కేంద్రాలను తనిఖీ చేశారు. పశు వైద్య కేంద్రాల్లోని రికార్డులు, వ్యాక్సిన్, మందుల స్టాకు వివరాలను పరిశీలించారు. ఇక్కడ మండల పశు వైద్యాధికారి శైలజ, సిబ్బంది ఉన్నారు.

## కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

మెట్‌పల్లి, ఏప్రిల్8: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో కార్మికులకు ఎండల తీవ్రత నేపథ్యంలో మంగళవారం ఏఎంసీ చైర్మన్ కూన గోవర్దన్ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందేందుకు ప్రతి ఒక్కరూ ఓఆర్ఎస్ తాగాలరు. ఇక్కడ ఏఎంసీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, పర్యవేక్షకుడు హరికృష్ణ, కార్మిక సంఘం అధ్యక్షులు రాజయ్య, ఐలవ్వ ఉన్నారు.

## బాధిత కుటుంబానికి సాయం

రాయికల్, ఏప్రిల్ 9: రామాజీపేటకు చెందిన పల్లికొండ లక్ష్మీనారాయణ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి దుబాయ్‌లో ఉంటున్న వారధి సంఘం సభ్యులు చేయూతనందించారు. ఉపాధి కోసం దుబాయ్ వెళ్లిన రామాజీపేట యువకులు 56 మంది కలిసి దుబాయ్ వారధి సంఘం సభ్యులు బాధిత కుటుంబానికి ₹48,350 అందజేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు.

## చిన్నారులకు కంటి పరీక్షలు

కథలాపూర్, ఏప్రిల్ 8: చింతకుంటలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆర్‌బీఎస్‌కే వైద్యుల ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇక్కడ ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారి సురేంద్రకుమార్, అంగన్‌వాడీ టీచర్ అమృత, మహిళలు ఉన్నారు.

## గోవులను ఎత్తుకెళ్తున్నా పట్టించుకోరా?

రాయికల్, ఏప్రిల్ 8: పట్టణంలోని శివాలయం, లలితాంబ ఆలయాల్లో ఐదు గోవులను దుండగులు ఎత్తుకెళ్తున్నా సంబంధితశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ నాయకులు, శివాజీరెడ్డి యువజన సంఘం నాయకులు, అఖిలపక్ష నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ శివాజీ విగ్రహం వద్ద ధర్నాకు దిగారు. దీంతో సుమారు గంటపాటు ట్రాఫిక్ స్తంభించింది. నిందితులను త్వరలోనే అరెస్ట్ చేస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## పోగొట్టుకున్న పర్సు అందజేత

మల్యాల, ఏప్రిల్ 8: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దర్శనం కోసం మెట్‌పల్లికి చెందిన లోలపు లక్ష్మి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం వచ్చింది. ఆలయ పరిసరాల్లో పర్సు పోగొట్టుకోగా, ప్లంబర్ రమేశ్‌కు దొరికింది. వెంటనే ఆయన పోలీస్ చెక్‌పోస్ట్ ఇన్‌చార్జి ఏఎస్ఐ శ్రీనివాస్‌కు అందజేయగా, పర్సులో ఉన్న వివరాలతో మైక్‌లో అనౌన్స్‌మెంట్ చేశారు. లక్ష్మి చెక్‌పోస్ట్‌లో సంప్రదించగా, పూర్తి నిర్ధారణ చేసుకున్న తర్వాత పర్సుతోపాటు అందులోని రూ.3వేల నగదును ఆమెకు అందజేశారు.

## వివాహిత ఆత్మహత్య

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 7: బీర్‌పూర్ మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన పసుల గంగవ్వ(26) కడుపునొప్పి భరించలేక మార్చి 21న పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. చికిత్స కోసం కుటుంబ సభ్యులు జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కుమారస్వామి తెలిపారు.

## కోతము పది రోజుల ముందే నీరు పెట్టొద్దు

మేడిపల్లి, ఏప్రిల్ 8: వరికోతకు పది రోజుల ముందు నీటిని ఆపివేయాలని, అప్పుడే వరిగింజ గట్టిపడి అధిక లాభాలు పొందవచ్చని ఏవో షాహిద్‌అలీ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో వరి పంటపొలాలను పరిశీలించారు. పొలాలు కోత దశలో ఉన్నందున కంకిలోని 90శాతం విత్తనాలు పక్వానికి వచ్చిన తర్వాతనే కోతకు వెళ్లాలన్నారు. ఇక్కడ ఏఈవో మంజుల, రైతులు ఉన్నారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



మల్యాల: రాంపూర్‌లో అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోరుట్ల, ఏప్రిల్ 8: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని మెట్‌పల్లి సమగ్ర శిశు సంక్షేమశాఖ అధికారి మణెమ్మ, సూపర్‌వైజర్ భారతి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని అయిలాపూర్ రోడ్డు అంగన్‌వాడీ–2 కేంద్రంలో పోషణ పక్వాడ నిర్వహించారు. బాలామృతం, కిచెన్‌గార్డెన్, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, చిన్నపిల్లల పెరుగుదలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు.

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 8: జగిత్యాల ప్రాజెక్ట్ పరిధిలోని తాటిపల్లి సెక్టార్‌లో గల మోరపెల్లిలో మంగళవారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ బోనగిరి నరేశ్ పోషణ పక్షం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 8 నుంచి 22వరకు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షం కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అలాగే ధరూర్‌లో సీడీపీవో మమత పోషణపక్షం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాల్లో స్పెషల్ అధికారి డాక్టర్ నరేశ్, విండో చైర్మన్ మహిపాల్‌రెడ్డి, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ మధుకుమార్, సెక్టార్ సూపర్‌వైజర్ లావణ్య, ఎంఎల్‌హెచ్‌పీ అనేష, ఏఎన్ఎం శిరీష, అంగన్‌వాడీ టీచర్లు పద్మారాణి, జమున, శైలజ ఉన్నారు.

మల్లాపూర్, ఏప్రిల్ 8: ముత్యంపేటలో మహిళా, శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షం అంగన్‌వాడీ పాఠశాలలో నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై సూపర్‌వైజర్ శంకరమ్మ వివరించారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, శ్రీలత, కృష్ణవేణి, ఆశ, వనీత, తదితరులు ఉన్నారు.

పెగడపల్లి, ఏప్రిల్ 8: పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ్ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మహేశ్వరి, సుభద్ర సూచించారు. కేంద్రంలో ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.

మల్యాల, ఏప్రిల్ 8: రాంపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ పక్వాడ్ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఇక్కడ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శారద, టీచర్లు బద్ధం లక్ష్మి, పైడిపల్లి జయశ్రీ, ఆయాలు ఉన్నారు.

కథలాపూర్, ఏప్రిల్ 8: బొమ్మెన గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హైమాది బేగం సూచించారు. ఇక్కడ అంగన్‌వాడీ టీచర్లు ఈశ్వరి, శ్రీదేవి, ఆశ కార్యకర్తలు ఉన్నారు.

సారంగాపూర్, ఏప్రిల్ 8: పోషన్ పక్వాడ్‌లో గర్భిణులు, పిల్లలు తీసుకునే ఆహారం, పోషక పదార్థాలు, పిల్లల పెరుగుదల, పర్యవేక్షణపై లచ్చక్కపేటలోని అంగన్‌వాడీ సెంటర్‌లో సీడీపీవో వాణిశ్రీ మంగళవారం అవగాహన కల్పించారు. ఇక్కడ అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లత, ఏఎన్ఎం శారద, కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

కొడిమ్యాల, ఏప్రిల్ 8: నమిలకొండలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని మల్యాల ఐసీడీఎస్ అధ్వ ర్యంలో నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఇక్కడ ఐసీడీఎస్ సీడీపీవో వీరలక్ష్మి, సూపర్‌వైజర్ సుధారాణి ఉన్నారు.

# కరాటేతో ఆత్మస్థైర్యం పెంపొందుతోంది



మల్యాల: నరేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న కరాటే అసోసియేషన్ సభ్యులు



జగిత్యాల టౌన్: నృత్యం చేస్తున్న విద్యార్థినులు

మల్యాల, ఏప్రిల్ 8: కరాటేతో ఆత్మస్థైర్యం ఆత్మ విశ్వాసం పెంపొందుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆల్ఫోర్స్ ఎస్ఎస్‌వీ పాఠశాలలో కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, కోచ్ మర్రిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్టులు, సర్టిఫికెట్ల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరాటే అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్, చీఫ్ ఎగ్జామినర్ కే వసంత్‌కుమార్ విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు.

### ఘనంగా ఫేర్‌వెల్ డే వేడుకలు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 8: జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఫేర్ వెల్ డే వేడుకలను నిర్వహించగా, విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## కఠినంగా శిక్షించాలి

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 7: మోరపెల్లిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పాక్షికంగా ధ్వంసంచేసిన వారిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పూదూరి శోభన్ డియాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఇక్కడ ప్రధాన కార్యదర్శి శాతరాజు లక్ష్మీరాజం, ఆయా పార్టీల నాయకులు బేర మహేశ్, నలువాల ప్రవీణ్, శాతరాజు ధర్మయ్య, చిట్యాల మల్లయ్య, జంగం రవీందర్, మేకల లచ్చయ్య, మనోహర్, హరీశ్, మల్లేశ్, తదితరులు ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 8: జగిత్యాల మండలం మోరపెల్లి గామంలో డా బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పాక్షికంగా ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మెట్‌పల్లి మండలాధ్యక్షుడు గోరుమంతుల ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

## సౌకర్యాలు కల్పించాలి

కోరుట్ల, ఏప్రిల్ 8: పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీ సమీపంలోని వాగు ఒడ్డున గల శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని మంగళవారం కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్‌కరు వినతి పత్రం అందజేశారు. శ్మశానవాటిక నిర్మాణాన్ని మధ్యలో నిలిపివేశారని, అంత్యక్రియల నిర్వహణకు ఇబ్బందుల్లేకుండా చూడాలన్నారు. స్నానాలు చేసేందుకు నల్లాలు, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు.

## న్యాయవాదుల నిరసన

మెట్‌పల్లి, ఏప్రిల్ 8: నాంపల్లి కోర్టుకు చెందిన న్యాయవాది ముజాబ్‌అలీపై దాడిని ఖండిస్తూ మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విధులను బహిష్కరించి, కోర్టు ప్రాంగణం ఎదుట నిరసన తెలిపారు. ఇక్కడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, కోశాధికారి పడిగెల శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి బిగుల్ల శంకర్, సాంస్కృతిక కార్యదర్శి మెడిచెల్మెల సుమలత, మహిళా ప్రతినిధి ఆకుల మానస, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

## ట్వెన్నింగ్ ఆఫ్ స్కూల్

మేడిపల్లి, ఏప్రిల్ 8: వల్లంపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్ కార్యక్రమాన్ని ఎంఈవో ఆకుల లక్ష్మీనర్సయ్య ప్రారంభించారు. విద్యార్థుల మధ్య బాంధవ్యం, ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య మంచి సంబంధాలు అనే లక్ష్యంతో ఎంపికైన మాచాపూర్ ఎంపీయూపీఎస్, వల్లంపల్లి జడ్పీహెచ్ఎస్, కాచారం ఎంపీయూపీఎస్, భీమారం జడ్పీ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ప్రార్థనా విధానం, గ్రంథాలయం, సైన్స్ ప్రయోగశాలలోని పరికరాలు, నమూనాలు, కంప్యూటర్ ల్యాబ్‌లో ఏఐ ద్వారా వివిధ అంశాలను సులభంగా నేర్చుకోనే అంశాలను తెలుసుకున్నారు. ఇక్కడ హెచ్ఎం, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## 'ఇస్రో యంగ్ సైంటిస్ట్'కు ఎంపిక



అశ్విని

కొడిమ్యాల, ఏప్రిల్ 8: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థిని కొలకాని అశ్విని (తొమ్మిదో తరగతి) ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ లా వణ్య తెలిపారు. ఇస్రోకు చెందిన ఎనిమిది అంతరిక్ష పరిశోధన కేంద్రాల్లో మేలో 12రోజుల పాటు శిక్షణ ఇవ్వనునట్లు చెప్పారు. అశ్విని హైదరాబాద్‌లో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌లో జరిగే శిక్షణకు ఎంపికైనట్లు తెలిపారు.

## సీసీ రోడ్డు పనుల పరిశీలన

మల్లాపూర్, ఏప్రిల్ 8: కొత్తదాంరాజ్‌పల్లిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు ₹5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం స్థానిక బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల సహకారంతో గ్రామంలో మరింత అభివృద్ధి చేపడుతామని తెలిపారు. ఇక్కడ సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి మహేశ్‌రెడ్డి, నాయకులు వినోద్, లక్మారెడ్డి, నవీన్, శంకర్‌రెడ్డి, రాంరెడ్డి, రాకేశ్, మహిపాల్, తదితరులు ఉన్నారు.

## పోస్టుకార్డుల ఉద్యమం

జగిత్యాల, ఏప్రిల్ 8: పెన్షన్ సవరణ రద్దు చేయాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. మంగళవారం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో జిల్లా, డివిజన్, మండల శాఖల ప్రతినిధులు సమావేశమయ్యారు. పోస్టుకార్డులపై పెన్షనర్లు రాసిన వినతులను పోస్టల్ డబ్బాలో వేసి ప్రధానమంత్రి మోదీకి పోస్ట్ చేశారు. ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, అసోసియేట్ అధ్యక్షుడు పీసీ హన్మంత్‌రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షుడు వెల్ముల ప్రకాశ్‌రావు, యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్‌రావు, నాయకులు భీమయ్య, నారాయణ, దేవేందర్‌రావు, కరుణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## 'మత్తు'కు బానిసకావద్దు

సారంగాపూర్, ఏప్రిల్ 8: విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసకావద్దని పెంబట్ల కోనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం హెడ్ కానిస్టేబుల్ సురేశ్, కానిస్టేబుల్ రవి తిరుపతి అవగాహన కల్పించారు. ఇక్కడ హెచ్ఎం మానేరు శంకరయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.


# గొర్రెల కాపరులకు పరిహారం ఇవ్వాలి



మాట్లాడుతున్న యాదవ సంఘం జిల్లా అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్

కథలాపూర్, ఏప్రిల్ 8: గొర్రెలు, మేకలను మేతకు తీసుకెళ్తుండగా ప్రమాదవశాత్తు మృతిచెందిన గొర్రెలకాపరులకు ప్రభుత్వం రూ.5లక్షల పరిహారం ఇవ్వాలని యాదవ సంఘం జిల్లా అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడు గానవేని మల్లేశ్‌యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం దుంపేట గ్రామంలో యాదవులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యాదవులు బరిలో ఉండి గెలుపొందాలన్నారు. ఇక్కడ నాయకులు జెల్ల వేణుగోపాల్‌యాదవ్, రామాంజనేయులు, రవి, మధు, స్వామి, భూమేశ్, మారుతి, తదితరులు ఉన్నారు.

## నీటిని విడుదల చేయాలి



పాలచెరువు వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 8: కల్లూరు శివారులోని పాలచెరువు తూము నుంచి నీటిని విడుదల చేయాలని మంగళవారం రైతులు నిరసన తెలిపారు. నీటిని విడుదల చేస్తే చేపలు చనిపోతాయని చెరువును లీజ్‌కు తీసుకున్న ఆందోళన చెందుతున్నాడు. నీటిని విడుదల చేయకపోతే పంటలు ఎండిపోతాయని రైతులు వాపోతున్నారు. ఈ సమస్య గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. అధికారులు సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.